

ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 30.0 । కనిష్ఠం : 22.0



ప్రాజెక్టులపై పరుగులు పెట్టేనా?

- పనుల పెండింగ్‌తో ఆయకట్టు స్థిరీకరణ లేక ఆగమాగం
- భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల్లో ఇదే సమస్య
- పాలమూరు- రంగారెడ్డి పథకంపై దృష్టిలేక బ్రేకులు
- కేటాయింపుల మేర నీటిని వినియోగించుకోలేక ఇబ్బందులు
- నేడు మంత్రుల సందర్శనతో రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరువు పీడిత ప్రాంతమైన ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఎత్తిపోతల పథకాలు ప్రధాన ఆదెరువుగా ప్రభుత్వాలు ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలో ఇప్పటికే పలు ఎత్తిపోతల పథకా లు వినియోగంలోకి రాగా.. కొన్ని ఇంకా నిర్మాణ దశలో.. కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నాయి. వినియోగంలోకి వచ్చిన ఎత్తిపోతల్లో కూడా పూర్తిస్థాయిలో ఆయకట్టును స్థిరీకరిం చుకోలేని దుస్థితి ఉంది. రాజీవ్ భీమా, జవహర్ నెట్టెంపాడు, మహాత్మాగాంధీ కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల్లో ఇదే సమస్య ఉంది. ఈ ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చేపట్టగా.. తర్వాత బీఆర్ఎస్ హయాంలో నీరందడం ప్రారంభమైంది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేశామని గత ప్రభుత్వం చెప్పినప్పటికీ.. ఇంకా పనులు పూర్తికాకపోవడం వల్ల, నీటి సామర్థ్యం లేకపోవడం వల్ల దాదాపు 100 టీఎంసీల కేటా యింపుల్లో కేవలం 50 టీఎంసీల మేర మాత్రమే ఎత్తిపోసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

2025 డిసెంబరు నాటికి పూర్తయ్యే ప్రాజెక్టుల జాబితాలో నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, భీమా పథకాలను చేర్చి.. కొద్ది నెలల కిందట సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఆ సందర్భంగా అధికారులను ప్రతిపాదనలు కోరారు. బడ్జెట్‌లో కేటాయింపులు కూడా చేసినప్పటికీ.. అవి రివైజ్డ్ ఎస్టీమేషన్‌కే సరిపోతాయనే భావన చాలా మంది ప్రజాప్రతినిధుల నుంచి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా ఉమ్మడి పాలమూరులోని ప్రాజెక్టులను సందర్శించనున్న నేపథ్యంలో ప్రాజె క్టుల పనులు పరుగులు పెట్టించాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



పాలమూరు- రంగారెడ్డిలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్



వట్టెం పంప్‌హౌజ్‌లో ప్రస్తుతం నీటి పరిస్థితి

అన్నిచోట్లా పెండింగ్...

రాజీవ్‌భీమా ఫేజ్-2 కింద ఇప్పటికే దాదాపు పనులు పూర్తికాగా.. శంకరసముద్రం రిజర్వాయ ర్‌లో ముంపునకు గురైన కానాయపల్లి వాసులకు ఆర్అండ్ఆర్ సెటిల్మెంట్ కావడం లేదు. దీంతో ఊరు ఖాళీ చేయకపోవ డంతో లెఫ్ట్ కెనాల్ కింద దాదాపు 21వేల ఎకరాల ఆయకట్టుకు నీరందడం లేదు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం కింద ర్యాలంపాడు లీకేజీలతో పూర్తిగా నింపలేకపోవడం, కీలకమైన 99, 100 ప్యాకేజీల పనులు దశాబ్దన్నర కాలంగా పూర్తికాకపోవడంతో 35వేల ఎకరాలకు నీరందడం లేదు. ఆర్డీఎస్‌కు ప్రత్యామ్నాయంగా చేపట్టిన తుమ్మిళ్ల కింద తలపెట్టిన మూడు రిజర్వాయర్లు నిర్మించకపోవడంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. మూడు పంపుల్లో ఒక పంపునే వినియోగించుకుంటున్న పరిస్థితి. ఇక్కడ మల్లమ్మకుంట రిజర్వాయర్‌పై శరవేగంగా చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది. కొత్తగా ప్రతిపాదిస్తున్న అంతర్రాష్ట్ర గట్టు ఎత్తిపోతలపై కూడా క్షేత్రస్థాయి పరిశీలన చేయాల్సి ఉంది. ఇక కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద రిజర్వాయర్ల పెంపు, కాలువల నిర్మాణం, ఆయకట్టు స్థిరీకరణపై సమీక్ష చేస్తే ఫలితం ఉంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కోయిల్‌సాగర్ ఎత్తిపోత ల పథకానికి రూ. 411 కోట్లు కేటాయించగా.. ఇక్కడ మినీ లిఫ్టులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మొదటిసారి పాలమూరు ప్రాజెక్టుల సందర్శనకు వస్తున్న మంత్రి ఉత్తమ్.. ఈ పనులపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

పాలమూరే ప్రధానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదేపదే సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి.. 'పాలమూరు బిడ్డ' అని ప్రాజెక్టుల పనులు, ముంపు విషయంలో కోట్ చేస్తున్నారు. ఈ క్రమంలో పాలమూరు- రంగారెడ్డి ప్రధాన ఎజెండాగా మంత్రులు చర్చలు జరపనున్నారు. ఈ ప్రాజెక్టు 2015లో ప్రారంభించగా.. ప్రధాన రిజర్వాయర్లలో బండ్‌ల పనులు పూర్తయ్యాయి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను గత ప్రభుత్వం పక్కన పెట్టగా.. ఇప్పుడు మళ్లీ తెరపైకి వస్తోంది. అలాగే ఉద్దండాపూర్ కింద ఆర్అండ్ఆర్ ప్యాకేజీ విషయంలో ఇంకా సందిగ్ధత నెలకొంది. జడ్చర్ల ఎమ్మెల్యే ఉద్దండాపూర్ నిర్వాసితులకు ఈ ప్యాకేజీ కోసం ప్రభుత్వాన్ని ఒప్పించే పనిలో ఉన్నారు. నార్లాపూర్ వద్ద గతంలో ఒక పంపును ప్రారంభించినప్పటికీ.. అది ఆరంభశూరత్వమే అయ్యింది. నార్లాపూర్ నుంచి ఏదుల మధ్య మెయిన్ కెనాల్, వట్టెం రిజర్వాయర్, పంప్‌హౌజ్, మెయిన్ కెనాల్, కర్వెన మెయిన్ కెనాల్, కర్వెన నుంచి ఉదండాపూర్ వరకు 18 కిలోమీటర్ల మేర టన్నెల్ పనుల్లో ఇంకా పెండింగ్ పనులు ఉన్నాయి. పంప్‌హౌజ్ తదితరాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఇంకా 200 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంది. గడిచిన బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 1285 కోట్లు ఈ ప్రాజెక్టుకు కేటాయించింది. అలాగే ఇటీవల వట్టెం పంప్‌హౌజ్ భారీ వర్షాలకు ఎగువన చెరువులు తెగడంతో మునిగిపోయింది. ఇంకా డీవాటరింగ్ ప్రక్రియ పూర్తికాలేదు. 800 హెచ్‌పీ మోటార్లు పెట్టినా.. ఇంకా చాలా రోజుల సమయం పట్టనుంది. ప్రాజెక్టు పురోగతితోపాటు.. వట్టెం డీవాటరింగ్ ప్రక్రియపై కూడా మంత్రులు సమీక్ష నిర్వహించనున్నారు. పీఆర్ఎల్ఐలో వట్టెం కూడా కీలకం కావడంతో త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంటుంది.

అనారోగ్యంతో విద్యార్థి మృతి

గద్వాల క్రైం, సెప్టెంబరు 24 : అనారోగ్యంతో విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకున్నది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన గోపినాథ్, లావణ్య దంపతుల కుమారుడు యశ్వంత్(4) జిల్లా కేంద్రంలోని అక్షర ప్రైవేట్ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. ప్రతీరోజు ఉదయం పూడూరు నుంచి పాఠశాల బస్సులోనే వచ్చి సాయంత్రం అదే బస్సులో వెళ్లేవారు. మంగళవారం యశ్వంత్‌కు మధ్యాహ్నం నుంచి జ్వరం ఉన్నదని, పాఠశాల యాజమాన్యం ఈ విషయం చెప్పలేదని విద్యార్థి తండ్రి గోపినాథ్ ఆరోపించారు. విద్యార్థికి జ్వరం ఉన్నా కూడా సాయంత్రం వరకు అలాగే ఉంచుకొని తీరా పాఠశాల వదిలే సమయానికి మీ అబ్బాయికి జ్వరం ఉన్నదని, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తున్నామని పాఠశాల యాజమాన్యం సమాచారం అందించి ఫోన్ కట్ చేశారని విద్యార్థి తండ్రి తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి రాగా అప్పటికే మీ కుమారుడు మృతి చెందాడని చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలోనే మృతిచెంది ఉంటాడని, అందుకే తన కుమారుడికి ఫోన్ ఇవ్వమని అడిగినా ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడి మృతికి పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మృతదేహంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ర్యాలీగా వచ్చి పాఠశాల ముందు ధర్నా చేశారు. రాత్రి 10 గంటలైనా ధర్నా మాత్రం కొనసాగుతునే ఉన్నది. విషయంపై డ్యూటీ డాక్టర్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా పాఠశాల నుంచి తీసుకొచ్చేటప్పుడు విద్యార్థి పల్స్‌రేట్ చాలా తక్కువగా ఉందన్నారు. దీంతో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, మల్దకల్ ఎస్ఐ నందికర్, సిబ్బంది ధర్నా విరమింపజేసేందుకు ప్రయత్నించినా పాఠశాల యాజమాన్యం వచ్చేదాకా విరమించబోమని అలాగే కూర్చున్నారు.

ఉమ్మడి జిల్లాలో నేడు మంత్రుల పర్యటన

- ప్రాజెక్ట్‌లను సందర్శించనున్న ఉత్తమ్, దామోదర, జూపల్లి

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 24: ఉమ్మడి పాలమూరు జిల్లాలో బుధవారం రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నారు. మంత్రులు ప్రాజెక్టులను సందర్శించి పనుల పురోగతి, కొత్తగా చేపట్టనున్న గట్టు ప్రాజెక్ట్‌కు సంబంధించి పనులను పరిశీలించనున్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. మంత్రులు హెలికాప్టర్ ద్వారానే ఆయా ప్రాజెక్టులను సందర్శించనున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి మంత్రులు బయలుదేరి తొమ్మిది గంటలకు జడ్చర్ల పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్‌కు చేరుకుంటారు. 10 గంటలకు అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10:30 గంటలకు జోగుళాంబ గద్వాల జిల్లాలోని గట్టు రిజర్వాయర్‌కు చేరుకుంటారు. నల్లసోమనాద్రి గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు వనపర్తి జిల్లా కొత్తకోటకు చేరుకుంటారు. అక్కడ శంకరసముద్రం రిజర్వాయర్ పనులను మంత్రుల బృందం పరిశీలించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కొత్తకోట నుంచి బయలుదేరి 2:30 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చేరుకుంటారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న నార్లాపూర్ రిజర్వాయర్ పనులు పరిశీలిస్తారు. మధ్యాహ్నం 3:15 గంటలకు కొల్లాపూర్‌నుంచి బయలుదేరి 3:45 గంటలకు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సముదాయంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడినుంచి రోడ్డుమార్గం ద్వారా వట్టెం పంపింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం ఐదు గంటలకు అధికారులతో ప్రాజెక్ట్‌లపై సమీక్ష నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నాగర్‌కర్నూల్ నుంచి హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.



ఎర్రగుమ్మడి తెగులు సోకిన పత్తి పంట

పత్తి రైతు పరేషాన్

- వరుస వర్షాలతో భారీ నష్టం
- పట్టి పీడిస్తున్న చీడ పీడలు
- గణనీయంగా తగ్గనున్న దిగుబడులు
- జిల్లాలో ఈ ఏడాది 2,11,449 ఎకరాలలో పత్తి సాగు



తెలకపల్లి మండలం కార్వంగలో నీటిలో మునిగిన పత్తి పంట(ఫైల్)

నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి)/అచ్చంపేట : జిల్లాలో పత్తి సాగు చేసే రైతులకు ప్రతిఏడాది నిరాశ ఎదురవుతోంది. అతివృష్టి, అనావృష్టి కారణాలతో రైతాంగం ఆర్థికంగా నష్టపోతున్నది. ఈ ఏడాది వర్షాకాలం ఆరంభంలో వరుణదేవుడు కరుణించినా ఆ తర్వాత చోటు చేసుకున్న వాతావరణ పరిణామాలు రైతుల ఆశలను ఆవిరి చేశాయి. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాలల్లో సాగు విస్తీర్ణం 4,11,144ఎకరాలు. అందులో అత్యధికంగా పత్తిపంట సాగైంది. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాలల్లో 2,11,449ఎకరాల్లో పత్తి, 1,43,792 ఎకరాల్లో వరి, 40,323 ఎకరాల్లో మొక్కజొన్న, 428 ఎకరాల్లో వేరుశనగ సాగుచేశారు.

పెరిగిన పెట్టుబడి

గత ఏడాదితో పోల్చుకుంటే పత్తిపంటకు పెట్టుబడి గణనీయంగా పెరిగింది. పురుగు మందులు, ఎరువుల ధరలతో పాటు కూలీల ఖర్చులు కూడా పెరిగాయి. వ్యవసాయ పనులు అన్ని ఒకే సమయంలో రావడంతో కూలీల డిమాండ్ కూడా అధికమైంది. దీని కారణంగా పత్తి రైతులు అధికంగా వెచ్చించాల్సి వచ్చింది. సాధారణంగా ఎకరా పత్తి పంటను సాగు చేయడానికి గతంలో విత్తనాలు, పురుగు మందులు, ట్రాక్టర్ కిరాయి మొత్త కలిపి ఎకరాకు రూ.40వేలు ఖర్చు అయ్యేది. పత్తి ఏరేందుకు వివిధ దశల్లో ఒక క్వింటాల్‌కు రూ.1500లు అయ్యేవి. దీని కారణంగా ఎకరాకు 40వేల నుంచి అదనంగా మరో 10వేలు తోడయ్యాయి. సాధారణంగా వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఎకరా విస్తీర్ణంలో 15క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వచ్చేది. ఆగస్టు మాసంలో కురిసిన ముసురు వర్షాల ప్రభావం పత్తి పంటపై పడింది. ప్రస్తుతం ఎకరాకు నాలుగు నుంచి ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ముసురు వర్షాలతో తెగుళ్ల ఉధృతి అధికమైంది. ముసురు వర్షాల కారణంగా కలుపు తీసే పరిస్థితి కూడా లేకపోవడంతో కలుపు పెరిగి చేను బలంగా పెరగలేదు. గూడా రాలిపోవడంతో చెట్టుకు 50 నుంచి 60 కాయలు ఉండాల్సిన చోట ఐదు నుంచి 15 కాయలు కూడా కాయలేదు.

అప్పులు తీరుతాయనుకున్నా...



ఈ ఏడాది పత్తి పంట బాగానే పండుతుంది అనుకున్నా.. చేసిన అప్పులు కొంతమేర అయినా తీరుతాయనుకున్నా. వానల మీద వానలు కురువడంతో పంట పూర్తిగా దెబ్బ తిన్నది. విత్తనాలు వేసేటప్పుడు ఇంత వానలు లేవు, పంట చేతికొచ్చే దశలో వర్షాలు వస్తుండటంతో పత్తి కారిపోతోంది. పెట్టుబడి కూడా వెళ్లేటట్లు లేదు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం ఇస్తే మిత్తులైనా కట్టుకుంటాం.

- లింగయ్య, వంగూర్ గేటు

18 ఎకరాల్లో పత్తి వేశాను



18 ఎకరాల్లో పత్తి పంట సాగుచేశాను. భారీ వర్షాలకు పంట మొత్తం నీళ్లల్లో మునిగిపోయి కాయలు రాలిపోయాయి. లక్షల్లో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నా. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

- తిరుపతయ్యగౌడ్, పెద్దూరు, తెలకపల్లి

పెట్టుబడి వచ్చినా మేలు



పత్తి పంట ప్రారంభంలో బాగానే ఉన్నప్పటికీ ఇటీవల కురిసిన వర్షాల మూలంగా పంట ఎర్రబారి, గూడలు, కాయలు రాలిపోతున్నాయి. పంట కాయదశలో తెగుళ్ల సోకడంతో పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందో రాదోనన ఆందోళనగా ఉంది.

- సామేళ్ల హుస్సేన్, జంగంరెడ్డిపల్లి, అమ్రాబాద్

ఉన్న మూడెకరాల పంట నీటిలో మునిగింది



భారీ వర్షాలకు పంట మొత్తం నీళ్లల్లో మునిగిపోయి పత్తికాయలు రాలిపోయాయి. లక్షల్లో పెట్టుబడి పెట్టిన కనీసం పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వమే పంట నష్టపరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలి.

- చింత వెంకటయ్య, కార్వంగ రైతు, తెలకపల్లి మండలం

మళ్లీ తెరుచుకున్న సైఫన్లు

- సరళాసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద
- మూడు సైఫన్ల ద్వారా కిందకు వెళ్తున్న 6500 క్యూసెక్కుల నీరు

మదనాపురం, సెప్టెంబరు 24: మండలంలోని సరళాసాగర్ ప్రాజెక్టు సైఫన్లు మంగళవారం సాయంత్రం తెరుచుకున్నాయి. ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో వరద రావడంతో మూడు సైఫన్లు తెరుచుకున్నాయి. మూడు సైఫన్ల ద్వారా సుమారు 6500 క్యూసెక్కుల నీరు వెళ్తుందని ఇరిగేషన్ ఏఈ రనీల్‌రెడ్డి తెలిపారు. దీంతో పరిసరాల ప్రాంతాల రైతులు వాగు దగ్గరకు వెళ్లరాదని పోలీసులు హెచ్చరించారు. సరళాసాగర్ ప్రాజెక్టు నుంచి నీరు వస్తుండటంతో ఊక చెట్టు వాగుపై ఉన్న వంతెనపై నీరు ప్రవహిస్తోంది. దీంతో ఆత్మకూరు, కొత్తకోటలకు రాకపోకలు నిలిచి పోయాయి.



సరళాసాగర్ సైఫన్ల నుంచి విడుదలవుతున్న నీరు

స్పృహ తప్పి పడిపోయిన ఆర్‌పీ



మునిసిపల్ కార్యాలయం గేటు మూసివేసిన ఆర్పీ ఫరీదా బేగం కుటుంబ సభ్యులు

వనపర్తి రూరల్, సెప్టెంబరు 24: వనపర్తి మునిసిపాలిటీలో మంగళవారం ఆర్‌పీ(రిసోర్స్ పర్సన్) స్పృహ తప్పి కుప్పకూలింది. కార్యాలయం గేటు ముందు కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. వనపర్తి పట్టణంలోని 16వ వార్డుకు చెందిన ఫరీదా బేగం ఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్నది. రోజు మాదిరిగా విధుల్లో ఉన్న ఆమె సాయంత్రం స్పృహ తప్పిపోయిందని మునిసిపాలిటీ కార్యాలయంలో ఉన్న సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన ఆమె కుమారులు వెంటనే అక్కడకు చేరుకొని ఆమెను జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. సీవో సరస్వతి కొంతకాలంగా మా అమ్మను వేధిస్తోందని, ఆమె వేధింపుల వల్లే ఒత్తిడికి గురై స్పృహ తప్పి పోయిందని ఆరోపించారు. స్పృహ తప్పిపోయిన మా అమ్మను దావఖానకు తరలించకుండా మాకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం ఏంటని మునిసిపల్ కార్యాలయం గేటును మూసివేసి ఆందోళన చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన విరమింపజేశారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

కృష్ణ, సెప్టెంబరు 24 : లారీ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడేబల్లూర్ టైరోడ్ సమీపంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కడలూరు గ్రామానికి చెందిన చంద్‌సాబ్(43) తన గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. రాయచూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో చంద్‌సాబ్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స నిర్వహిస్తుండగానే మృతిచెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీద్ తెలియజేశారు.

చేపలు పట్టేందుకు వెళ్లి వ్యక్తి మృతి

నవాబ్‌పేట, సెప్టెంబరు 24 : చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి అందులో పడి మృతి చెందిన సంఘటన సోమవారం గురుకుంటలో సోమవారం చోటు చేసుకుంది. మృతుడి భార్య మంగమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం తంగెళపల్లికి చెందిన చెక్కల ఆంజనేయులు(35) సోమవారం గ్రామానికి చెందిన కమ్మరి బ్రహ్మయ్యతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం గురుకుంట గ్రామ శివారులోని మేకల కుంటలో చేపలు పట్టేందుకు దిగాడు. ఎంతకు కుంటలో నుంచి బయటకు రాకపోవడంతో ఆంజనేయులు భార్య మంగమ్మకు బ్రహ్మయ్య ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. అందరూ వచ్చి కుంటలో వెతికినా.. ఫలితం కనిపించలేదు. ఇంటికి వెళ్లి మంగళవారం ఉదయం గజ ఈతగాళ్ల సాయంతో గాలించగా.. మృతదేహం లభించింది. భార్య మంగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రం వివరించారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ :
9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆత్రేయమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
NOX ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

శాంతి 70ఎంఎం - నారాయణగూడ | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | ఆరాధన 70 ఎ/సి - తార్నాక
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | సాయిరంగ 70 - మియాపూర్
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
శ్రీసాయిరాజ 70 - ముషీరాబాద్ | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ | విజేత 70 ఎ/సి - బోరబండ
రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | విమల్ 70 ఎ/సి - బాలానగర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | రాఘవేంద్ర 70 - బీబీనగర్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | ముకుంద్ 70 - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | శెట్టి సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ | మెట్రో 70 ఎంఎం - బహదూర్‌పుర
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | శ్రీ కృష్ణ 70 ఎంఎం - అలియాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | మరియు మీ అభిమాన థియేటర్లలో
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
వెంకటరామ - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్‌ఐ ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
అశోక 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC సూర్య క.మం. - మహబూబాబాద్
ముకుంద్ - మహబూబాబాద్
లక్ష్మి 70 - మహబూబాబాద్
SVC దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
శాంభవి - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
SVC శ్రీతిరుమల - ఖమ్మం
వినోదా ఎ/సి - ఖమ్మం
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
సాయిరాం ఎ/సి - ఖమ్మం
కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మీనరసింహ - ఎన్కూర్
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
వెంకటేశ్వర - కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
దుర్గ 70 - జగిత్యాల
శ్రీనివాస - జగిత్యాల
VLS శ్రీరామ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
నటరాజ్ - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయికల్

నిజామాబాద్
SVC విజయ - నిజామాబాద్
SVC దేవి - నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
ప్రియ 70 - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పెట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
AD తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
సాయిబాబా - షాద్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - విజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
SVC వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్
వనయాంబ - ముక్తిపాడ్

నల్గొండ
తిరుమల - నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యపేట
తిరుమల - సూర్యపేట
వసుంధర - భువనగిరి

వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జెన్నారం
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
సాయిదత్ - మెదక్
బాలాజీ - సిద్దిపేట
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
SVC తిరుమల - తాండూరు
శాంతమహల్ - తాండూరు
శైలజ ఎ/సి - వికారాబాద్
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మిరాజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - సింధనూర్
శివ 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ
విజయ్ ఎ/సి - మస్కి
S.A టాకీస్ - పొట్నల్
మారుతి ఎ/సి - కుష్టగి
అపర్ణ 70 - మాన్వి
నంది 70 - కనకగిరి
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఎస్జీఎఫ్ అండర్-17 ఫుట్‌బాల్ బాల, బాలికల ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక

జడ్చర్ల, సెప్టెంబరు 24 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాల, బాలికల ఫుట్‌బాల్ ఉమ్మడి జిల్లా జట్టును నిర్వాహకులు ఎంపిక చేశారు. మంగళవారం బాదేపల్లి బాలుర జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడలను ఎంఈఓ మంజులాదేవి ప్రారంభించారు. ఈ ఎంపికలో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనగా 18 సభ్యుల బృందంతో కూడిన జిల్లా జట్టును ఎంపిక చేశారు. అండర్-17 బాలుర జట్టుకు మహేష్, ఆకిష్, మంజునాథ్, మోహిన్, ముస్తఫా, ముజామిల్, శివ, మంజునాథ్, జ్ఞానవర్ధన్, లోకేశ్, రాహుల్, సాయినాథ్, వెంకటేశ్, సిద్ధప్ప, హర్షిత్, హాజీ, సుభాన్‌లతో పాటు మరో నలుగురిని క్రీడాకారులను స్టాండ్‌బైగా ఎంపిక చేశారు. అలాగే అండర్-17 బాలికల జట్టుకు దివ్య, అఖిల, హారతి, అయిషా, సునీత, పూజ, నేహ, విజేత, అక్షిత, నీరజ, మేఘన, వైష్ణవి, సావిత్రి, నేహబేగం, కీర్తన, గాయత్రి, పూజిత, వైష్ణవిలతో పాటు మరో నలుగురు క్రీడాకారులను స్టాండ్‌బైగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, పీడీ, పీఈటీలు భానుకిరణ్, కృష్ణయ్య, మోహిని, శ్రీనివాసులు, శారదబాయి, వడన్న, రాంకల్యాణ్, రామకృష్ణ, నికేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 27న గద్వాలలో అండర్-14 బాల, బాలికల జట్టును ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛతాహీ సేవ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబరు 24 : జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యునిట్ -1 ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు స్వచ్చతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. ప్రిన్సిపాల్ జి. మోహన్‌బాబు, మెకానిక్ హెచ్ఓడి అప్పారావు, రాజేశ్వరి, శ్రీకాంత్, సుధకార్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

29న 'హరితస్వప్నం' పుస్తకావిష్కరణ

మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబరు 24 : పాలమూరు సాహితీ ఆధ్వర్యంలో ఈ నెల 29న పాలమూరు సాహితీ అవార్డు-23 ప్రదానోత్సవం, హరితస్వప్నం పుస్తకావిష్కరణ ఉంటుందని పాలమూరు సాహితి అధ్యక్షుడు డాక్టర్ భీపంల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బ్రిడ్జి పనుల పరిశీలన

జడ్చర్ల, సెప్టెంబరు 24 : జడ్చర్ల మునిసిపాలిటీలోని సిగ్నల్‌గడ్డ ప్రాంతంలో 167వ జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనులలో భాగంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణంతో పాటు రోడ్డు పనులను మంగళవారం ఎన్‌హెచ్ఏఐ అధికారులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలిం చారు. నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారంటూ ఎన్‌హెచ్ఏఐ డీఈ రమేశ్‌బాబు, ఏఈ రవిలకు జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య వివరించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి సాయినగర్ కాలనీకి వెళ్లే రోడ్డు వరకు రోడ్డంతా గుంతలమయంగా ఉందని, వర్షాల పడిన సందర్భంలో గుంతలలో నీళ్లు నిలవడంతో వాహనదారులతో పాటు ప్రజలు ఎంతో అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామంటూ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టలమురళీ, పాలాది రాంమోహన్, రఘుపతిరెడ్డి, ధానీష్, ఇంతియాజ్‌ఖాన్, ఉమాశంకర్‌గౌడ్, వెంకటేశ్ ఉన్నారు.

రైలు ఢీకొని 40 గొర్రెలు మృతి

మానవపాడు, సెప్టెంబరు 24 : మండల కేంద్రానికి చెందిన ఎరుకలి కొండన్న గొర్రెలను రైలు ఢీకొట్టడంతో దాదాపు 40 గొర్రెలు మృతిచెందాయి. ఈ విషయంపై స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మానవపాడు రైల్వే గేటు సమీపంలో పొలం పక్కన ఉంటున్న గొర్లు మంగళవారం తెల్లవారుజామున రైలుకట్ట మీద పడుకోవాడంతో గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో మృతిచెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి ఒకరోజు జైలు శిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం, సెప్టెంబరు 24 : డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ జిల్లా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.రామయ్య ఉత్తర్వులు వెలువరించినట్లు ఎస్ఐ గోవర్ధన్ మంగళవారం తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మూడు రోజుల కిందట నాగర్‌కర్నూల్ పోలీసులు డ్రంకె డ్రైవ్ నిర్వహించడంతో కోడేరు మండలంలోని నాగులపల్లికి చెందిన భాస్కర్ నాగర్‌కర్నూల్ మండలం అవురాసిపల్లికి చెందిన వాడల ఖాసీం మద్యం తాగి పట్టుబడ్డారు. ఈ సంఘటనపై జిల్లా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి మంగళవారం ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు వెలువరించినట్లు ఎస్ఐ తెలియజేశారు.

యువకుడి అనుమానాస్పద మృతి


నాగర్‌కర్నూల్ క్రైం, సెప్టెంబరు 24 : యువకుడు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని శ్రీపురం బీసీ కాలనీలో నివాసం ఉంటున్న పూసల సాయి(25) అంబేడ్కర్ చౌరస్తాలో పూసల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. యువకుడికి తల్లిదండ్రులు మృతి చెందారు. అక్కాచెల్లెళ్లు ఉన్నారు. వారికి పెళ్లిళ్లు కావడంతో వారు అత్తారింట్లో ఉన్నారు. ఇటీవల నెల రోజుల కిందట సాయి వివాహం చేసుకున్నాడు. సాయి మృతి అనుమానాస్పదంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. మృతుని పూర్తి వివరాలు తెలియాలంటే అక్కాచెల్లెళ్లు వస్తే కానీ పూర్తి వివరాలు తెలియవని స్థానికులు పేర్కొన్నారు.

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరమణ 35ఎంఎం ఎ/సి - అంబర్‌పేట్
సంపూర్ణ 70 - వనస్థలిపురం | భుజంగ 70 - జీడిమెట్ల | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఆత్రేయమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 3వ వారం



సెన్సేషన్ సన్‌షైన్ 70ఎంఎం - ఖైరతాబాద్ 6.30pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.45,8.35 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.25
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 4.45pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.20,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.55pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30,10.20
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.30pm | ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.20pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.15pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30,7.15
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.15pm | మూవీటైమ్ - అమీర్‌పేట్ 2.00,10.15
PVR ఆత్రేయమ్ - గచ్చిబౌలి 5.05pm | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 2.00,8.00
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30pm | స్కైమాల్ - సనత్‌నగర్ 1.30pm
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 7.20pm | లక్ష్మీకళ - మూసాపేట్ 2.45pm
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.30,6.40,9.50 | మూవీమ్యాక్స్ - మౌలాలి 2.15pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.30pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,5.25,11.15 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.55,7.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30pm
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR ఆత్రేయమ్ - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
జె.పి.సినిమాస్ - చందానగర్ | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | NOX ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
ఎస్ఐ 70ఎంఎం - వరంగల్ | శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట | శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్ | రుచిత 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస 70ఎంఎం - కరీంనగర్ | భువనేశ్వర 70ఎంఎం - విజా | తిరుమల 70ఎంఎం - గజ్వేల్ | లక్ష్మీశ్రీనివాస - ముబారక్‌పూర్
రామకృష్ణ 70 - నాగర్‌కర్నూల్ | శ్రీనివాస 70ఎంఎం - ఆమనగల్ | రామకృష్ణ టాకీస్ - ఎల్లారెడ్డిపేట | శివం 70ఎంఎం - సారపాక
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీ కృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.00pm | రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.30pm
సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 2.30pm | గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 7.45pm | ఎం.పి మాల్ - కాచిగూడ 1.20pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.10,4.05,7.20 | జిఎస్ఎమ్ - మదీనగూడ 1.00pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.20pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 6.55pm | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.20pm | 10.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00pm | అశోకా మాల్ 7.15pm | సినిమాస్ - బాలానగర్ 10.40pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.40pm | సినిమాస్ - చందానగర్ 10.40pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.40pm | సినీటౌన్ - మియాపూర్ 10.15pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00pm | మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,10.55 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.55pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,7.10 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.05pm | మూవీటైమ్ - అమీర్‌పేట్ 10.00,7.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.40pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,5.00
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 7.25pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 7.20pm | స్కైమాల్ - సనత్‌నగర్ 8.00pm
PVR ఆత్రేయమ్ - గచ్చిబౌలి 4.10pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm | షా షహెన్‌షా - చింతల్ 2.20pm
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.50pm | ఏషియన్ రాధిక - కాప్రా 7.25pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 10.45,5.00
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25pm
జెమిని 70 - వరంగల్ | దుర్గ 70 - జగిత్యాల | తిరుమల - మహబూబ్‌నగర్
మమత 70 - కరీంనగర్ | SVC విజయ్ - నిజామాబాద్ | SVC నటరాజ్ - నల్గొండ



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | వెంకటరమణపద్మావతి 70 - కాచిగూడ 11.00,2.30,6.00,9.30 | అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,9.30 | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.15 | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00

20మంది విద్యార్థులకు ఉపాధ్యాయుడిని నియమించాలి

నవాబ్‌పేట, సెప్టెంబరు 24 : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ప్రొసిడింగ్ నంబర్ 1297ను వెంటనే ఉపసంహరించుకోవాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భూపతిసింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, మండల అధ్యక్షుడు శ్యామ్‌సుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడారు. బదిలీలు సంపూర్ణంగా పూర్తి చేశామని చెబుతున్న ప్రభుత్వం.. 1 నుంచి 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, 11 నుంచి 60 మందికి కేవలం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించడం చూస్తుంటే.. ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బోధన సక్రమంగా అమలు కావాలంటే ప్రతి పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. ప్రభుత్వం మరోసారి ఆలోచించాలని కోరారు. సమావేశంలో నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ దుకాణంలో పరికరాలు ధ్వంసం


డబ్బాలో ధ్వంసమైన పరికరాలు

వనపర్తి రూరల్, సెప్టెంబరు 24: వనపర్తి పట్టణ పరిధిలోని మర్రికుంటలో చికెన్ డబ్బాను ధ్వంసం చేసిన సంఘటన చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. దత్తాయిపల్లి పెద్దతండాకు చెందిన దేవదాస్ భాగ్యలక్ష్మి దంపతులు వనపర్తి పట్టణ కేంద్రంలో నివాసం ఉంటున్నారు. తమ జీవనోపాధి కోసం మర్రికుంటలో చికెన్ డబ్బాను అద్దెకు తీసుకొని చికెన్ కాలుస్తూ.. జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రోజు మాదిరిగా దంపతులు తమ పని ముగించుకుని డబ్బాను మూసి ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం దుకాణం వద్దకు వచ్చి చూడగా దుకాణం వద్ద పరికరాలు, పొయ్యి, బండలు ఇతరాత్ర వస్తువులు ధ్వంసమై ఉన్నాయి. నా ఇద్దరు పిల్లలను చదివించుకోవడం కోసం ఈ మధ్యకాలంలో ఉపాధిగా ఎంచుకొని పని చేస్తున్నామని, కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మా ఉపాధిని దెబ్బతీసేందుకు డబ్బా వద్ద ఉన్న పరికరాలు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ జలంధర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.

దివ్యాంగుడిని అవమానపర్చిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు


బిజినేపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దివ్యాంగుల సంఘాల నాయకులు

బిజినేపల్లి, సెప్టెంబరు 24 : సోషల్ మీడియాలో దివ్యాంగుడిని అవమానకరంగా తప్పుడు పోస్టులు వైరల్ చేసి మానసికంగా వేధించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం బిజినేపల్లి ఎస్సై నాగశేఖర్ రెడ్డికి జిల్లా దివ్యాంగుల పరిరక్షణ సమితి సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బంగారి పర్వతాలు ప్రజల్లో గుర్తింపు తెచ్చుకుంటూ ఎదగడం గిట్టక తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ.. సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ చేయడంతో పాటు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, దస్తగిరి, మ్యాతరి సత్యం, దివ్యాంగుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నారందాసు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి మొల్గర పరశురాములు, కోశాధికారి వడ్డెమాన్ రాజు, వివిధ మండల అధ్యక్షులు వెంకటస్వామి, శ్యాంసుందర్, దశరథం, మందయ్య, కాసోజు గణేష్, బోడ వెంకటయ్య, అమెన్ తదితరులు నాయకులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో అయిజ విద్యార్థి ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న అక్షర పాఠశాల యజమాన్యం

అయిజ, సెప్టెంబరు 24 : పట్టణంలోని అక్షర పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి మోహన్ టార్గెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాడు. ఈ నెల 19న మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో 22న జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేంద్ర, ఉపాధ్యాయులు వెంకటేష్, మాధవి, వర్మ, పీఈటీలు నరేష్, శివరాజ్, శ్యామ్, ప్రసాద్ విద్యార్థిని అభినందించారు.

ఉత్సాహంగా జానపద నృత్య పోటీలు

- రాష్ట్ర స్థాయికి గద్వాల కేజీబీవీ విద్యార్థులు


విజేతలైన విద్యార్థినులతో అధికారులు

గద్వాల టౌన్, సెప్టెంబరు 24 : పట్టణంలోని బాలభవన్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన జానపద నృత్య పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలు, కేజీబీవీలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అబ్బుర పరిచాయి. ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో జనాభా విద్యావిభాగం వారు నిర్వహించిన ఈ పోటీల్లో గద్వాల కేజీబీవీ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా సమన్వయ అధికారి ఎస్తేరురాణి మాట్లాడారు. పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు అక్టోబరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో కేజీబీవీ ఉండవల్లి విద్యార్థులు ద్వితీయస్థానంలో నిలవగా, మల్దకల్ మండలం అమరవాయి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు తృతీయ స్థానం దక్కించుకున్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా బాలభవన్ ఇన్‌స్ట్రక్టర్లు శంకర్, సత్యం వ్యవహరించారు. విష్ణు, ప్రణీత, సుజాత పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం


డీజీపీ జితేందర్‌ను ఆహ్వానిస్తున్న ఆలయ సిబ్బంది

అలంపూరు సెప్టెంబరు 24 : జోగు ళాంబ అమ్మ వారి ఆలయంలో అక్టోబరు మూడు నుంచి 12వ తేదీ వర కు నిర్వహించ నున్న దేవి శరన్న వ రాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని డీజీపీ జితేందర్‌ను ఈవో పురేందర్‌కుమార్, ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మ ఆహ్వానించారు. హైదరాబాద్‌లో మంగళవారం ఆయనను కలిసి ఆహ్వానపత్రికను అందించారు. ఆయనతో పాటు అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐజీ ఎం.రమేష్‌లకు ఆహ్వాన పత్రికను అందించి, ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. వారికి ప్రసాదంతో పాటు, అమ్మవారి శేషవస్త్రాన్ని అందించి సత్కరించారు.

రెడ్ క్రాస్ సంస్థ సహకారం..

సూర్యాపేట వరద బాధితులకు ఫ్యామిలీ కిట్లు

- విపత్తు సమయంలో ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయం - కలెక్టర్


సూర్యాపేట వరద బాధితులకు అందిస్తున్న కిట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్(కలెక్టరేట్), సెప్టెంబరు 24 : రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ అజయ్ మిశ్రా, జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ సహకారంతో మహబూబ్‌నగర్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టర్ సూచనల మేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో సూర్యపేట వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వారాలుగా కురుస్తున్న వర్షాల కారణంగా సూర్యపేట జిల్లా వరద బాధిత గ్రామాలకు రూ.4 లక్షల విలువ చేసే వస్తు సామగ్రిని అందజేశారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ ద్వారా రూ.2 లక్షలు, మహబూబ్‌నగర్ రెడ్ క్రాస్ సంస్థ ద్వారా రూ.2 లక్షల విలువైన వస్తు సామగ్రి, చీరలు, దుప్పట్లు, బకెట్లు, ఫ్యామిలీ కిట్లు, టవాల్స్, ప్లేట్లు, గ్లాసులు, బ్లాంకెట్స్ తదితర వస్తువుల పంపిణీని కలెక్టర్ విజయేందిర బోయి జెండా ఊపి ప్రారంభించారు. విపత్తు సమయంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ సొసైటీని కలెక్టర్ అభినందించారు. వరద బాధితులను ఆదుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో కలెక్టర్ సూచనల మేరకు సూర్యపేట వరద బాధితులకు మావంతు సాయం అందిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలు మా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో స్టేట్ ఎంసీ మెంబర్లు రమణయ్య, బాబుల్ రెడ్డి, రెడ్ క్రాస్ కోశాధికారి జగపతిరావు, మేనేజర్ నరసింహ, ఎన్టీఆర్ ఉమెన్స్, ఎంవీఎస్ కాలేజీల వలంటీర్స్, రెడ్ క్రాస్ సిబ్బంది ఆంజనేయులు గౌడ్, కవి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారీతిగా లడ్డూ ప్రసాదాల తయారీ

- పాలెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రైవేటు వ్యక్తులతో విక్రయాలు

- ఉమామహేశ్వరంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో కొనసాగింపు


ఉమామహేశ్వరలో లడ్డూల విక్రయం (ఫైల్)

అచ్చంపేట , సెప్టెంబరు24 : జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో ప్రసాదాల తయారీ ఇష్టారీతిగా కొనసాగుతుంది. దేవాదాయశాఖ పరిధిలోని సోమశిలలోని సోమేశ్వర ఆలయం, బిజినేపల్లి మండలం పాల్లెం వెంకన్న ఆలయం, అచ్చంపేట మండలం ఉమామహేశ్వర క్షేత్రంతో పాటు పదర మండలం మద్దిమడుగు ఆంజనేయ స్వామి ఆలయాల్లో లడ్డూ ప్రసాదాల పంపిణీ కొనసాగుతుంది. లడ్డూ తయారీకి ప్రైవేటు మార్కెట్‌లో లభిస్తున్న వివిధ కంపెనీల నుంచి నెయ్యి తదితర లడ్డూ తయారీ సామగ్రిని కొనుగోలు చేసి ప్రసాదాలు తయారు చేస్తున్నారు. ప్రధానంగా ఉమామహేశ్వరంలో రోజుకు 150 నుంచి 1000వరకు ఆయా సందర్భాల్లో లడ్డూ విక్రయాలు చేపడుతున్నారు. ఇక్కడ జీఆర్‌బీ బ్రాండ్ ఉన్న నెయ్యిని వాడుతున్నట్లు నిర్వాహకుడైన అర్చకులు ఆనంద్ ప్రసాద్ తెలియజేశారు. గోకుల్ కంపెని శనగ పిండి తో పాటు విజయ పల్లి నూనెలను లడ్డూ తయారీలో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా భక్తులకు ప్రసాదాలు అందిస్తున్నామన్నారు. 2016వరకు ట్రేడర్ల ద్వారా ప్రసాదాల విక్రయాలు ఉండేవని, ప్రస్తుతం ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలోనే నిర్వహించనున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. పాలెం వెంకన్న ఆలయంలో ప్రైవేటు వ్యక్తులే లడ్డూలు తయారీ చేసి విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. సోమశిల ఆలయం వద్ద శివరాత్రి ఏకాదశి పర్వదినం సందర్భంగా మాత్రమే ప్రైవేటు లడ్డూ తయారీ విక్రయకేంద్రాల నుంచి కొనుగోలు చేసుకొని విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయంలో రాజీవ్ కార్పొరేషన్ హైదరాబాద్ వారు టెండర్ల ద్వారా దక్కించుకొని లడ్డూ విక్రయాలు జరుపుతున్నారు. ప్రతి సంవత్సరం 4వేల కిలోల వరకు లడ్డూ విక్రయాలు జరుపుతున్నట్లు ఆలయ ఈవో రంగాచారీ తెలిపారు. లడ్డూ తయారీలో హెరిటేజ్ నెయ్యిని వాడుతున్నట్లు తెలుస్తుంది.

సమగ్ర వ్యవసాయంతోనే అధిక ఆదాయం

- ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి


పాలెం కేవీకేలో నూతన ప్రదర్శన భవనాన్ని ప్రారంభిస్తున్న షేక్ ఎన్.మీరా

బిజినేపల్లి, సెప్టెంబరు 24 : సమగ్ర వ్యవసాయ విధానం పాటిస్తేనే రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రదర్శన భవనాన్ని అతారీ జోన్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరాతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమగ్ర వ్యవసాయ పద్ధతులతో పాటు యంత్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ఏడాది పొడువున్న సన్న, చిన్నకారు రైతులు ఆదాయం పొంది ఆర్థికంగా ఎదగవచ్చని వివరించారు. సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా సాగు చేపట్టే సన్న, చిన్నకారు రైతులకు నాబార్డు సంస్థ వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి అవసరమైన రుణా లను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలి పారు. సమగ్ర వ్యవ సాయ విధానంలో వివిధ రం గాల ప్రాము ఖ్యత ను, యాజ మాన్య పద్ధతులపై రైతులకు అవగా హన కల్పిం చారు. అనం తరం కేవీకే ఆవర ణలో ఏర్పాటు చేసిన సమగ్ర వ్యవసాయ ప్రదర్శనను పరిశీలించారు. కార్యక్రమంలో నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ చింతల సుశీల, పీజేటీఎస్ఏయూ విస్తరణ సంచాలకులు డాక్టర్ జమునరాణి, సమగ్ర వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గోవర్ధన్, కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఆర్ఏఆర్ఎస్, కేవీకే శాస్త్రవేత్తలు, అతారి, నాబార్డు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

- డీవైఎస్‌వో ఎస్.శ్రీనివాస్


సాఫ్ట్‌బాల్ టోర్నీలో రన్నరప్‌గా నిలిచిన బాలికల జట్టును అభినందిస్తున్న డీవైఎస్‌వో ఎస్.శ్రీనివాస్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 24: జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎస్. శ్రీనివాస్ అన్నారు. రాజన్నసిరిసిల్లలో కొనసాగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ సాఫ్ట్‌బాల్ టోర్నీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ బాలికల జట్టు రన్నరప్‌గా నిలిచింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన డీవైఎస్‌వో శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు కొదవలేదని, ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని గుర్తు చేశారు. జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం అధ్యక్షుడు అమరేందర్‌రాజు మాట్లాడుతూ.. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అండగా ఉంటామని, క్రీడల్లో మరింత రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ సంఘం సెక్రెటరీ శరత్‌చంద్ర, సాఫ్ట్‌బాల్ కోచ్ సాధిక్‌అలీ, పీడీలు రాఘవేందర్, నాగరాజు, కపిల్, రూప, అథ్లెటిక్ కోచ్ సునీల్ పాల్గొన్నారు.

పాలమూరు సిగలోకి 'హ్యూండయ్ అల్కాజర్ కారు'



మార్కెట్‌లోకి 'హ్యూండయ్ అల్కాజర్ కారు'ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

పాలమూరు, సెప్టెంబరు 24 : ట్రెండ్ హ్యూం డయ్, మహబూబ్‌నగర్ షోరూంలో మంగళవారం "హ్యూండయ్ అల్కాజర్" కారు ను డీఎస్పీ వెంకటేశ్వర్లు, షోరూం ఎండీ గట్టు గోపాల్‌రెడ్డితో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. హ్యూండయ్ కంపెనీ ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు చేస్తూ.. వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా నూతన వాహనాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తోందన్నారు. నూతన అల్కాజర్ కారు 6/7సీట్లు కలిగి, 73భద్రతా ప్రత్యేకతలు కలిగి ఉందన్నారు. ఈ కారు పెట్రోల్, డీజిల్, మాన్యువల్, ఆటోమేటిక్ గేర్లు కలిగి, పెట్రోల్ విభాగంలో 18.66కిలోమీటర్లు, డీజిల్ విభాగంలో 19.63కిలోమీటర్ మైలేజ్ ఇస్తుందన్నారు. ఈ కారు ప్రారంభ ధర రూ.14.99 లక్షలు అని ఆరు వేరియంట్లలో లభిస్తుందని తెలిపారు. లెవెల్ 2 మెమెరి సీట్ 8వైండర్‌తో 360డిగ్రీల కెమెరా కలిగి ఉందని తెలిపారు. కారు బుకింగ్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ హర్షిత్‌రెడ్డి, యుక్తమోటార్స్ సీ.ఈ.ఓ సిరిచందనరెడ్డి, సేల్స్‌మేనేజర్ హర్షవర్ధన్‌రెడ్డి, సర్వీస్ మేనేజర్ ఎం.డీ వసీంలు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లపై కొనసాగుతున్న విచారణ

నాగర్‌కర్నూల్ క్రైం, సెప్టెంబరు 24 : కాసుల కోసం కక్కుర్తి పడి ఫొటోలు తీసి ఇద్దరు భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఇద్దరు కానిస్టేబుళ్లపై విచారణ చేపడుతున్నామని నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య మంగళవారం తెలిపారు. విచారణలో దోషులుగా తేలితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

29న ఎంవీఎస్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం సెప్టెంబరు 24 : జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మొట్టమొదటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు జేపీఎన్‌సీఈ చైర్మన్ కేఎస్ రవికుమార్ తెలియజేశారు. మంగళవారం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఎంవీఎస్ కళాశాల స్థాపించి 60 ఏళ్లు అవుతున్న సందర్భంగా కళాశాలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. 1965లో మహబూబ్‌నగర్ విద్యా సమితి పేరుతో అప్పట్లో డీకే సత్యరెడ్డి , రామ్‌చంద్రరెడ్డి, సత్తుర్‌రంగయ్య లాంటి వారు ఎందరో ప్రముఖులు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు చదుకుని ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. ఈ నెల 29న మధ్యాహ్నం 2 గంటకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు. సమావేశంలో కృష్ణారెడ్డి, రాజేంద్రకుమార్, రాజేంద్రప్రసాద్, చంద్రకుమార్‌గౌడ్, వినోద్ కుమార్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

గోప్లాపూర్ పెద్దచెరువులో వాటర్‌మెన్ గల్లంతు?

- గట్టుపై జంగయ్య దుస్తులు



జంగయ్య(ఫైల్) గోప్లాపూర్ పెద్దచెరువు గట్టుపై ఉన్న కట్టెల వద్ద జంగయ్య దుస్తులు

జడ్చర్ల, సెప్టెంబరు 24 : జడ్చర్ల మండలం గోప్లాపూర్ సమీపంలోని పెద్దచెరువులో గ్రామ పంచాయతీ వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న అదే గ్రామానికి చెందిన తోకల జంగయ్య(60) గల్లంతయ్యాడు. పెద్దచెరువు గట్టుపై జంగయ్యకు సంబంధించిన దుస్తులు, ఇతర వస్తువులు ఉండటంతో చెరువులో గల్లంతై ఉంటాడనే అనుమానాన్ని గ్రామస్థులు వెల్లడించారు. అందుకు సంబంధించి గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న జంగయ్య సోమవారం సాయంత్రం చెరువు వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. మంగళవారం ఉదయం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చెరువు వద్ద వెతికారు. కాగా గట్టుపై ఉన్న కట్టెల వద్ద జంగయ్యకు సంబంధించిన దుస్తులు, సెల్‌ఫోన్‌తో పాటు ఇతర వస్తువులు ఉండడాన్ని గమనించారు. పరిసర ప్రాంతంలో జంగయ్య ఆచూకీ కోసం వెతికినా కనిపించకపోవడంతో చెరువులో పడి గల్లంతై ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులకు, అధికారులకు సమాచారం అందించారు. రిస్క్యూటీంతో పెద్దచెరువులో జంగయ్య కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రిస్క్యూటీంకు గోప్లాపూర్ మాజీ సర్పంచ్ చెన్నయ్యతో పాటు గ్రామస్థులు సహకరించారు.

రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలకు ఎంపిక


ఉపాధ్యాయులతో కలిసి రాష్టస్థాయి డ్రాయింగ్ ప్రశంసా పత్రాలను ప్రదర్శిస్తున్న అర్చన

అడ్డాకుల, సెప్టెంబరు 24: మహబూబ్‌నగర్ జిల్లా మెట్టుగడ్డ వద్ద ఉన్న ఆర్వీఎం సమావేశ మందిరంలో సోమవారం విద్యా, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో హెచ్ఐవీ నివారణ చర్యలపై 8, 9 తరగతులకు చెందిన 83 మంది విద్యార్థులకు నిర్వహించిన రాష్టస్థాయి డ్రాయింగ్ పోటీల్లో అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదో తరగతి చదువుతున్న అర్చన, రాజాపూర్ కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న గీతిక రాష్టస్థాయి డ్రాయింగ్ పోటీలకు ఎంపికైనట్లు అడ్డాకుల ఉపాధ్యాయులు తెలిపారు. వీరికి ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కాగా ఈ నెల 28న హైదరాబాద్‌లో రాష్టస్థాయి డ్రాయింగ్ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా అర్చనను ఉపాధ్యాయులు ప్రశంసించారు.

వీరశైవ దేవాలయంలో మళ్లీ దొంగలు

గద్వాల క్రైం, సెప్టెంబరు 24 : జిల్లా కేంద్రంలోని వీరశైవ దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి మళ్లీ దొంగలు పడి హుండీలోని రూ.2 వేల నగదును ఎత్తికెళ్లినట్లు ఆలయ అర్చకులు శివరాజస్వామి మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి ఎస్‌ఐ కళ్యాణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని వీరశైవ దేవాలయంలో దొంగలు పడి హుండీలోని నగదును ఎత్తికెళ్లారు. సంఘటన స్థలాన్ని పట్టణ ఎస్‌ఐ పరిశీలించి క్లూస్‌టీంతో వివరాలు సేకరిస్తున్నారు. అయితే ఈ దేవాలయంలో దొంగతనం జరగడం ఇది నాలుగో సారి అని స్థానికులు తెలియజేశారు.

బైక్ తీసుకెళ్లి తిరిగిరాని ఇంటి అద్దెదారులు

మిడ్జిల్, సెప్టెంబరు 24: మండల కేంద్రానికి చెందిన పెంటయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు అద్దెకు ఉంటున్నారు. వేరే గ్రామానికి వెళ్లి వస్తానని, బైక్ అవసరం ఉందని చెప్పి ఇంటి యజమాని బైక్ తీసుకెళ్లారు. వారం రోజులైనా.. తిరిగి రాకపోవడంతో మంగళవారం తమకు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ శివనాగేశ్వరనాయుడు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇవ్వరాదని, వారి ఆధార్‌తో పాటు ఇతర గుర్తింపు కార్డులను వద్ద ఉంచుకోవాలని సూచించారు.

వాగులో పడి గేదె మృతి

కోడేరు, సెప్టెంబరు 24 : మండల పరిధిలోని బావాయిపల్లికి చెందిన ఇంజమూరి కురుమూర్తి నాలుగు రోజుల కిందట గేదెను మేత మేపడానికి తీసుకెళ్లాడు. గేదెలు మొత్తం వాగు వెంట గడ్డి మేస్తుండగా ఓ గేదె వాగు ఉధృతికి వాగులో కొట్టుకుపోయింది. నాలుగు రోజుల నుంచి గేదెను వెతకగా మంగళవారం వాగులో చనిపోయి కనిపించింది. దాని విలువ రూ.40 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి బాధితుడిని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఉప్పునుంతల, సెప్టెంబరు 24 : సివిల్ సప్లయ్ డీటీ ఆంబోతు ఎమ్లాతో కలిసి ఏఎస్‌ఐ సుజ్ఞానం నమ్మదగిన సమాచారంతో మంగళవారం మండల పరిధిలోని వెల్టూరులో బిల్లకంటి వెంకటేశ్వర్లు ఇంట్లో తనిఖీ చేశారు. రెండున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని పంచనామా చేశారు. బియ్యం స్థానిక రేషన్ డీలర్ ప్రమీల వద్ద భద్రపరిచారు. డీటీ ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలియజేశారు.

మహిళ అదృశ్యం

నాగర్‌కర్నూల్ క్రైం, సెప్టెంబరు 24 : వివాహిత కొండకింది ఉషారాణి(24) అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ మంగళవారం తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ మండలంలోని చందుబట్లకి చెందిన ఉషారాణి భర్త కొండకింది నాగిరెడ్డి ఇటీవల పక్షవాతానికి గురయ్యాడు. భర్త అనారోగ్యానికి గురి కావడంతో మనస్తాపానికి చెందిన భార్య ఉషారాణి భర్తకు సేవ చేసేందుకు తనతో కాదని జహీరాబాద్‌లోని తన బంధువుల వద్దకు వెళ్లింది. విషయం తెలుసుకున్న బంధువులు ఉషారాణిని తీసుకొచ్చి భర్త వద్ద వదిలి నచ్చజెప్పి వెళ్లిపోయారు. 16వ తేదీన పెద్దముద్దునూర్‌లో ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి, ఈ రోజు వరకు ఇంటికి రాలేదు. దీంతో నాగిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలియజేశారు.

క్రీడా రంగానికి చిత్తశుద్ధితో ప్రోత్సాహం

» నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



జిల్లా కేంద్రంలో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, సెప్టెంబరు 24 : విద్యతో పాటు క్రీడలను ప్రోత్స హించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచ కుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం వస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని నియోజకవర్గానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. వ్యాయామ ఉపాధ్యాయులు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని, వారి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల కళ్లలో ఆనందం చూసి తృప్తి కల్గింది

» జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



మాదారంలో విద్యార్థులకు షూస్ అందజేస్తున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

ఊర్కొండ, సెప్టెంబరు 24 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తన స్వంత నిధులతో షూస్ పంపిణీ చేస్తున్నప్పుడు వారి కళ్లల్లో ఆనందం చూస్తుంటే కోట్ల రూపాయలు సంపాదించినా కలగని తృప్తి షూస్ పంపిణీలో కలిగిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆయన చేతులమీదుగా షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలతో సమానంగా ఊర్కొండను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. జకినాలపల్లిలో చెరువు నిర్మాణం చేయాలని ప్రజలు కోరగా ప్రస్తుతం దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ కొన సాగు తోందని తెలిపారు. ఇది కాకుండా మండలంలో రోడ్ల నిర్మాణాల కోసం ఆర్‌అండ్‌బీ ద్వారా రూ.60 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించామని, ఈ నిధులు మార్చిలో మంజూరవుతాయని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యావ నిఖిల్‌రెడ్డి, తహసీల్దార్ రామ్‌కోటి, ఎంఈవో శంకర్‌నాయక్ ఉన్నారు.

విద్యార్థులు చదువు తప్ప వేరే ఆలోచన చేయొద్దు

» ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి పుట్ట మౌనిక



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయాధికారి పుట్ట మౌనిక

తాడూరు, సెప్టెంబరు 24 : విద్యార్థులు చదువు తప్ప వేరే ఆలోచన చేయొద్దని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పుట్ట మౌనిక అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో తాడూరు మండలం ఐతోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన ప్రతీ విషయాన్ని అవగాహన చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. ఈనెల 28న మెగా లోక్‌అదాలత్ నిర్వహించనున్నామని, ఎవరైనా రాజీ, అవగాహన కేసులు ఉంటే వాటిని లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. క్రిమినల్ కేసులు ఉన్నవారు ఆర్థికస్తోమత లేకపోతే వారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్‌రావు, బాబుపీయర్స్, శ్యాంప్రసాద్‌రావు, రాంచందర్, సీఐ కనకయ్య హెచ్‌ఎం భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సంస్థ సిబ్బంది కేశవరెడ్డి, రాజు పాల్గొన్నారు.

న్యాస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలి

» జిల్లా సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్

తెలకపల్లి, సెప్టెంబరు 24 : డిసెంబరు నెలలో నిర్వహించే న్యాస్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని జిల్లా సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆంగ్ల పాఠశాల సముదాయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆంగ్ల పదజాల నైపుణ్యాన్ని పెంపొందించాలని, అన్ని పాఠశాలల్లో లిప్ ప్రోగ్రామ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అనంతరం ఎన్‌సీఆర్‌టీ నూతనంగా ప్రవేశపెట్టిన ప్రశస్త యాప్ వినియోగం, పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, స్క్రీనింగ్ చేయుటకు సంబంధించిన వివిధ అంశాల పట్ల రిసోర్స్‌పర్సన్ రాజశేఖర్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ కలిసి తమ సొంత ఖర్చులతో 40 కొబ్బరి మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు గ్రీన్ బోర్డుల వితరణ

బిజినేపల్లి, సెప్టెంబరు 24 : మండలంలోని కారుకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె తిరుపతయ్య, రాకేష్‌రెడ్డిలు రూ.20 వేల విలువైన ఏడు గ్రీన్ బోర్డులు, రెండు మార్కర్ బోర్డులను విరాళంగా అందజేశారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన సాగాలంటే తరగతి గదిలో బ్లాక్ బోర్డుల అవసరం ముఖ్యమన్నారు. విద్యార్థులకు అవసరమైన నోటుబుక్స్, పెన్నులు, సైన్ బోర్డులు అందించినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు ఇంద్రాణి, చైతన్య భాగ్యలక్ష్మి, లావణ్య, భారతి, మేఘన ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

» డీటీయూ జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి నిరంజన్

నాగర్‌కర్నూల్ టౌన్, సెప్టెంబరు 24 : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ధర్మా టీచర్స్ యూనియన్(డీటీయూ) జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి నిరంజన్ డిమాండ్ చేశారు. మంగళవారం డీటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడిపల్లి నిరంజన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను అందజేయాలని, 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల అంజనేయులు, గౌరవ సలహాదారు కొంగరి జానయ్య, కోశాధికారి మిద్దె సైదులు, నాయకులు అంజనేయులు, తిరుపతయ్య, కోటయ్య, రాజవర్ధన్‌రెడ్డి, భీముడు, ప్రభాకర్ తదితరులున్నారు.

నీటిని ఎత్తిపోసి పంప్ మోటార్ల మరమ్మతులు చేపట్టాలి

» మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి డిమాండ్

బిజినేపల్లి, సెప్టెంబరు 24 : ఈనెల రెండో తేదీన ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వరద నీటిలో మునిగిపోయిన వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ పంప్‌హౌస్‌లో నీటిని ఎత్తిపోసి, మోటార్లను మరమ్మతు చేయాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను పర్యవేక్షించి అవ సరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ స్వంత జిల్లా కరీంనగర్, మెదక్ జిల్లాల పరిధిలోని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసుకొని అక్కడి రైతుల ప్రయోజనాలను కాపాడినట్లుగానే పాలమూరు రైతాంగం ప్రయోజనాల కోసం పాటుపడాలని కోరారు. ప్రధాన కాలువ నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువ పనులు పూర్తి చేస్తే ప్రతీ రైతుకు సాగునీరు అందించవచ్చని ఆ దిశగా రేవంత్‌రెడ్డి పనిచేయాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

» కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల దరఖాస్తులను వచ్చే సోమవారంలోగా పరిష్కరించాలని ఈ విషయంలో తహసీల్దార్లు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవసహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో ధరణి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్‌లో భూములకు సంబంధించిన దరఖాస్తులు, పెండింగ్ మ్యూటేషన్లు, ఆధార్ సీడింగ్, సక్సేషన్, ప్రొహిబిటరీ ప్రాపర్టీ తదితర అన్నిరకాల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీవోలు, ఎమ్మార్వోలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్పెషల్ ట్రిబ్యునల్‌కు సంబంధించిన అంశాలు, కోర్టు కేసుల విషయంలో ప్రొసీజర్ ప్రకారం వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన చేయాలని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా రెవెన్యూకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతిరోజు రెవెన్యూ, ధరణి సమస్యలపై ఉదయం 10:30గంటలకు సమగ్ర సమాచారాన్ని వెల్లడించాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారిగా పరిశీలన జరపాలని ఆర్డీవోలకు సూచించారు. ఆర్డీవోలు సురేష్, శ్రీను, మాధవి, నాగ రాజు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్‌అలీ, మునూరుద్దీన్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలి

» అదనపు కలెక్టర్ దేవసహాయం

» నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ పట్టణాల్లో 'స్వచ్ఛతాహీ సేవ' అవగాహన ర్యాలీ



నాగర్‌కర్నూల్‌లో స్వచ్ఛతాహీ సేవపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్



అచ్చంపేటలోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్లు శుభ్రం చేసి అవగాహన కల్పిస్తున్న మునిసిపల్ కమిషనర్, సిబ్బంది

నాగర్‌కర్నూల్ టౌన్/అచ్చంపేట టౌన్/కొల్లాపూర్, సెప్టెంబరు 24 : స్వచ్ఛతను ప్రతీ ఒక్కరు జీవన విధానంగా మార్చుకోవాలని అదనపు కలెక్టర్ దేవసహాయం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పురపాలికశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'స్వచ్ఛతాహీ సేవ' అవగాహన ర్యాలీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం ప్రారంభించారు. బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని బస్టాండు, శ్రీపురం చౌరస్తా, ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అంబేడ్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అంబేడ్కర్ చౌరస్తాలో పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ కల్పన, కమిషనర్ నరేష్‌బాబు, జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి సీతారాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి తదతరులు పాల్గొన్నారు.

అదేవిధంగా, అచ్చంపేట పట్టణంలో మునిసిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ ర్యాలీని కమిషనర్ శ్యాంసుందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు, మునిసిపల్ సిబ్బంది, కార్మికులు పట్టణంలో రోడ్లను శుభ్రం చేసి, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని, బాధ్యతతో వారంలో ఒకరోజు తన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు గంట సమయం కేటాయించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది తిరుపతయ్య, నిరంజన్ తదితరులున్నారు.

కొల్లాపూర్‌లో స్వచ్ఛతాహీ సేవ అవగాహన ర్యాలీని మునిసిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు, కమిషనర్ శ్రీనివాస్‌లు తడి, పొడి చెత్తపై ప్రజలకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ప్రతిజ్ఞ నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు షేక్ రహీంపాషా, ఎండీ.నయూం, కర్నె అలివేలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాల కోసం ఓపీ బంద్

» ఆసుపత్రిలో సిబ్బంది నిరసన

» ఇబ్బందులు ఎదుర్కొన్న రోగులు



ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీ గదికి తాళం వేసి నిరసన తెలుపుతున్న సిబ్బంది

అచ్చంపేట టౌన్, సెప్టెంబరు 24 : డేటా ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న తమకు 11 నెలలుగా వేతనాలు రావడం లేదని ఆగ్రహిస్తూ మంగళవారం ఓపీ గదికి తాళం వేసి ఆసుపత్రి సిబ్బంది నిరసన తెలిపారు. ఓపీ గదికి తాళం వేయడంతో రోగులు క్యూలైన్‌లో నిలబడి ఇబ్బంది పడ్డారు. ఓపీ బంద్ కావడంతో వైద్య సేవలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సిబ్బంది దశరథం, సత్యనారాయణ, నగేష్, వెంకటయ్య, ఖలీల్, ఎండీ.ఆలీ మాట్లాడుతూ వేతనాల కోసం అధికారులకు ఎన్నిసార్లు అడిగినా స్పందించడం లేదన్నారు. వేతనాలు లేక కుటుంబ పోషణ భారమవుతోందన్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా వేతనాలు మంజూరు చేయించాలని వారు కోరారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

» జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రావణ్‌కుమార్



ఎస్సీ వసతిగృహంలో విద్యార్థుల బోధనా విధానాన్ని పరిశీలిస్తున్న శ్రావణ్‌కుమార్

అచ్చంపేట టౌన్, సెప్టెంబరు 24 : ప్రభుత్వం పేర్కొన్న మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఎస్‌డీవో శేఖర్‌రెడ్డితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతీ ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తతో పాటు, చదువుపై శ్రద్ధ చూపాలని విద్యార్థులకు సూచించారు. పరిసరాలను పరిశీలించి వార్డెన్ మల్లయ్యకు సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు, గదులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు

యువత భాగస్వామ్యం అవసరం

» జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ

» పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు



నాగనూల్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ స్వరాజ్యలక్ష్మి

కందనూలు/తిమ్మాజిపేట/పెద్దకొత్తపల్లి, సెప్టెంబరు 24 : పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు యువతను భాగస్వామ్యం చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీ పరిధిలోని నాగనూల్‌లో గల కస్తూర్బాగాంధీ పాఠశాలలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా నేషనల్ టొబాకో యూత్ ఫ్రీ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు రహిత విద్యాలయాల తయారు, గ్రామాల తయారీకి కృషి చేయడం, సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం-2003పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటదాస్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కృష్ణమోహన్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్, డీపీవో రేణయ్య వైద్యాధికారి నారాయణస్వామి, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అదేవిధంగా, తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రాథమిక ఆయుష్ వైద్యాధికారి ఇస్మాయిల్, ఫార్మాసిస్టు బాలరాజు, సూపర్‌వైజర్ మునికుమారి విద్యార్థులకు పొగాకు, గుట్కా, పాన్‌పరాగ్, జర్దా వంటి పదార్థాలు తీసుకోవడం ద్వారా వచ్చే నష్టాలను వివరించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ అనసూయ, అధ్యాపకులు వెంకన్న, వెంకటయ్య, ఏఎన్‌ఎం చంద్రకళ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలోని ఆల్‌సెయింట్స్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ధూమపానంపై మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో జీవీశ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్లు చెన్నయ్య, భాగమ్మ, రవీందర్‌రెడ్డి, చెన్నయ్య, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనరసింహగౌడ్, సూపర్‌వైజర్ వినోదా, ఏఎన్‌ఎం దేవకమ్మ తదితరులున్నారు.

రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

కొల్లాపూర్, సెప్టెంబరు 24 : రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ అర్హత ఉన్న రైతులకు కూడా పలు సాంకేతిక కారణాలు చూపుతూ రుణాలు మాఫీ చేయలేదని ఆయన విమర్శించారు. జిల్లాలోని రైతు ఆధార్ నెంబర్ వనపర్తి జిల్లాలోని ఇంకో రైతుకు లింకు అయిందని సాకు చూపెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ప్రతీ రైతుకు వెంటనే రుణమాఫీ చేయాలని, లేకపోతే కలెక్టరేట్‌ను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. బాలపీరు, వెంకట్, సలీం, సురేందర్, అనిల్ తదితరులున్నారు.

'రైతులకు వెంటనే రుణాలివ్వాలి'

పెద్దకొత్తపల్లి, సెప్టెంబరు 24 : బ్యాంకులో రుణాలు మాఫీ అయిన రైతులకు వెంటనే కొత్త రుణాలివ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు పదిర భీమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దకార్పాములలో గల పంజాబ్ నేషనల్ బ్యాంకు ముందు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో మాఫీ అయిన రుణాలను వెంటనే రెన్యువల్ చేయకుండా కొత్త క్రాప్ లోన్లను మంజూరు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు తక్షణమే పంట రుణాలు ఇవ్వాలని, లేకపోతే బ్యాంకు ముందు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. గుండాల శివ, మేకల శివ, నాయకులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులపై విచారణ

కల్వకుర్తి టౌన్, సెప్టెంబరు 24 : మండలంలోని తర్నికల్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అంబుడ్స్‌మన్ జంగయ్య ఈజీఎస్ పనులపై విచారణ చేశారు. గతంలో ఈజీఎస్ పనుల్లో అవినీతికి పాల్పడినట్లు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు ఆరోపించారు. అందులో భాగంగానే ఈజీఎస్ రికార్డులు, ఇతర పత్రాలకు సంబంధించి విచారణ చేసినట్లు ఆయన వివరించారు. విచారణకు మండల స్థాయి సంబంధిత శాఖకు చెందిన వారు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మామిడి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

» జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్

పెద్దకొత్తపల్లి, సెప్టెంబరు 24 : మామిడి తోటల రైతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంటకు ముందు, కోత అనంతరం యాజమాన్య చర్యలను వివరించారు. నాణ్యత ప్రమాణాలు పెంచుకుని మామిడి పండ్ల ఎగుమతి చేసి మంచి ధర పలికి రైతులకు ఆదాయం వచ్చే విధంగా మెళకువలను, శిక్షణను రైతులకు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొల్లాపూర్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మణ్, ఏరియా మేనేజర్ రాకేష్, చంద్రశేఖర్, అజయ్, రైతులు ఉన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, సెప్టెంబరు 24 : రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.సాదిక్‌పాష కోరారు. మంగళవారం రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాదిక్‌పాష మాట్లాడుతూ గతంలో అందించిన విధంగా రేషన్ దుకాణాల్లో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. డీలర్ల గౌరవ వేతనం రూ.ఐదు వేలు ఇవ్వడంతో పాటు, కమీషన్ కూడా పెంచాలని కోరారు. కార్యక్రమంలో వివిధ మండలాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ ద్వారా నాలుగు రోజుల శిక్షణ ప్రారంభం

అమ్రాబాద్, సెప్టెంబరు 24 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ జీవన్ ద్వారా అమ్రాబాద్ మండల కేంద్రంలోని రైతువేదికలో నల్ జల్ మిత్రలకు ఏర్పాటుచేసిన నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం మిషన్ భగీరథ ఏఈ సందీప్ ప్రారంభించారు. మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీ నుంచి ఇద్దరు, చిన్న గ్రామ పంచాయతీ నుంచి ఒకరు చొప్పున శిక్షణకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఈజీఎస్ రఘు, రిసోర్స్ పర్సన్స్ విజయ్, నవీన్ పాల్గొన్నారు.

పోషకాహారాన్ని తీసుకోవాలి

» సీడీపీవో భాగ్యమ్మ

వంగూరు, సెప్టెంబరు 24 : బాలికల్లో రక్తహీనత లేకుండా ఉండేందుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సీడీపీవో భాగ్యమ్మ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వంగూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, తల్లులు, బాలికలకు పౌష్టికాహారం, చిరుధాన్యాలు వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సుధాకర్, దేవమ్మ, శ్రీమతమ్మ తదితరులున్నారు.

ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం

అమ్రాబాద్, సెప్టెంబరు 24 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ మదన్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి చంద్రయ్య అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ నుంచి లింగాల వరకు ఆర్టీసీ బస్సు నడపాలి

కొల్లాపూర్, సెప్టెంబరు 24 : కొల్లాపూర్ నుంచి వయా నార్లాపూర్ మీదుగా మారెడ్‌మాన్‌దిన్నె, చంద్రబండతండా , కొత్త యాపట్ల, పాత యాపట్ల, అంబట్‌పల్లి, లింగాల వరకు ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతూ మంగళవారం ఆయా గ్రామాల నాయకులు ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమాశంకర్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఆయా గ్రామాల నాయకులు విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే డీఎంకు ఫోన్ చేసి పైగ్రామాల మీదుగా లింగాల వరకు బస్సు నడపాలని ఆదేశించగా మంగవారం వారు డీఎంకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నార్లాపూర్, మారెడ్‌మాన్‌దిన్నె, చంద్రబండతండా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటస్వామి, నాగరాజు, మహేష్‌నాయక్, హేమ్లానాయక్, రామశీలనాయక్, బాలాజీనాయక్, ప్రసాద్‌నాయక్ ఉన్నారు.

ఆసుపత్రులను పరిశీలిస్తే భయమెందుకు

» బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్

తిమ్మాజిపేట, సెప్టెంబరు 24 : స్థానిక ఆసుపత్రిలో శాశ్వత వైద్యాధికారిని నియమించి మందుల కొరత తీర్చాలని ఆసుపత్రులను తాము పరిశీలిస్తే కాంగ్రెస్ నాయకులకు భయమెందుకు అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ అన్నారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హుసేనీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు నరకయాతన పడుతూ ఆసుపత్రికి వెళ్తే మందుల కొరత ఉందని ఆరోపించారు. వసతులు లేవని, వైద్యులు, సిబ్బందిని వెంటనే నియామకం చేసి మందుల కొరత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసుపత్రి పరిశీలించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు స్వామి, వెంకటేష్, పాండు తదితరులున్నారు.

మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి

కల్వకుర్తి టౌన్, సెప్టెంబరు 24 : ప్రభుత్వ ఐటీఐ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో మిగిలిన సీట్లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జయమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈ అండ్ టీ ఆదేశానుసారం ఐదో విడతను ఈనెల 28 వరకు ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న పత్రాలు, ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను తీసుకొని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో అందజేయాలని ఆమె పేర్కొన్నారు.

ముగిసిన వ్యాసరచన పోటీలు

తెలకపల్లి, సెప్టెంబరు 24 : మండల కేంద్రంలోని జడ్పీ హెచ్‌ఎస్‌లో స్వేరోస్, విస్డంలీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలు మంగళవారం ముగిశాయి. నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ రానున్న మహాత్మాగాంధీ 155వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పోటీలు నిర్వహించామని, పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ సంపత్‌కుమార్, మబ్బు రాము, భాస్కర్ తదితరులున్నారు.